జపాన్‌ను వణికిస్తున్న ఎస్‌టీఎస్ఎస్

టోక్యో, జూన్ 18: కొవిడ్ మహమ్మారి నుంచి బయటపడకముందే మరో మహమ్మారి పుట్టుకొచ్చింది. అది కేవలం 48 గంటల్లో మనిషిని చంపేస్తుందట. ఈ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ తాజాగా జపాన్‌లో వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ బ్యాక్టీరియా బారినపడ్డ కేసులు వెయ్యి దాటాయి. ఈ ప్రాణాంతక ఇన్ఫెక్షన్‌ను స్ట్రెప్టోకోకల్ టాక్సిక్ షాక్ సిండ్రోమ్ (ఎస్‌టీఎస్ఎస్) అంటారు. ఈ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తికి ఉదయాన్నే పాదాల వాపు వస్తే, అది మధ్యాహ్నానికి మోకాలి ప్రాంతానికి చేరుకుంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఈ ఇన్ఫెక్షన్‌ను ఐరోపాలోని మరో ఐదు దేశాలలో కూడా గుర్తించారు. ఈ ఏడాది జపాన్‌లో 2,500 కొత్త కేసులు నమోదు కాగా, వారిలో 30 శాతం మంది మరణించారని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.

లక్షణాలు: చేతులు, కాళ్లలో నొప్పి, వాపు, జ్వరం, రక్తపోటు మొదలైనవి. ఇన్ఫెక్షన్ పెరిగేకొద్దీ శ్వాసకోశ సమస్యలు వస్తాయి. చివరికి మరణం సంభవిస్తుంది. 50 ఏండ్ల వయసున్న వారు ఎక్కువగా దీని ప్రభావానికి గురవుతున్నారు. ఈ బ్యాక్టీరియా ప్రజల పేగులలో పేరుకుపోతున్నది.

చికిత్స: ప్రజలు పరిశుభ్రత పాటించాలి. గాయాలకు వీలైనంత త్వరగా చికిత్స చేయాలి.

5 లక్షల మందికి అమెరికా పౌరసత్వం!

- వలసదారులకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారీ ఉపశమనం
- వేలాదిమంది భారతీయులకు లబ్ధి

వాషింగ్టన్, జూన్ 18: అమెరికాలో చట్టబద్ధమైన హోదా లేని లక్షలాది మంది వలసదారులకు ఉపశమనం కల్పిస్తూ ఆ దేశ అధ్యక్షుడు బైడెన్ కీలక ప్రకటన చేశారు. అమెరికా పౌరుల విదేశీ జీవిత భాగస్వాములు, వారి పిల్లలకు దేశ పౌరసత్వం కల్పించనున్నట్టు వెల్లడించారు. దాదాపు 5 లక్షల మందికి ఈ నిర్ణయం ద్వారా ప్రయోజనం చేకూరనున్నట్టు అంచనా. వేలాది మంది భారతీయులకు కూడా ఇది లబ్ధి చేకూర్చనున్నది. విదేశీ జీవిత భాగస్వాములు కలిగిన అమెరికా పౌరులు, వారి పిల్లలు కలిసి ఉండేలా చర్యలు తీసుకోవాని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగానికి బైడెన్ ఆదేశాలు జారీ చేశారు. లీగల్ స్టేటస్ లేకుండా ఉంటున్న అమెరికా పౌరుల జీవిత భాగస్వామ్యులకు శాశ్వత నివాసానికి, పౌరసత్వానికి దరఖాస్తు చేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించనున్నదని వైట్‌హౌస్ ప్రకటించింది. బైడెన్ కొత్త ప్రణాళిక ప్రకారం వేలాది మంది భారత సంతతి అమెరికన్లతో సహా దాదాపు 5 లక్షల మంది వలసదారులు అమెరికా పౌరసత్వం పొందుతారని వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. దరఖాస్తు చేసేందుకు అర్హత పొందాలంటే, ఒక వలసదారు సోమవారం నాటికి అమెరికాలో 10 ఏండ్లు నివాసం ఉండటంతోపాటు అమెరికా పౌరుడిని వివాహం చేసుకొని ఉండాలి. క్వాలిఫై అయిన వలసదారు దరఖాస్తు ఆమోదం తర్వాత.. అతను లేదా ఆమె గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేందుకు, తాత్కాలిక వర్క్ పర్మిట్ పొందేందుకు, బహిష్కరణ నుంచి రక్షణ పొందేందుకు మూడేండ్ల సమయం ఉంటుందని అధికారిక వర్గాలు తెలిపాయి.

థాయ్‌లాండ్‌లో స్వలింగ వివాహాలకు చట్టబద్ధత

బ్యాంకాక్, జూన్ 18: ఆగ్నేయాసియా దేశాల్లో ప్రప్రథమంగా థాయ్‌లాండ్ దేశం సంచలన నిర్ణయం తీసుకుంది. స్వలింగ వివాహాన్ని చట్టబద్ధం చేసే బిల్లును ఆ దేశ మెజారిటీ సెనేట్ సభ్యులు మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఆ దేశంలో ఇప్పటివరకు దీనికి ఉన్న ఆఖరి అవరోధం కూడా తొలగిపోయి స్వలింగ వివాహాలకు చట్టబద్ధత లభించింది. 152 మంది సభ్యులున్న సెనేట్‌లో ఈ బిల్లుకు 130 ఓట్లు అనుకూలంగా పడ్డాయి.

41 ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ, జూన్ 18: కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని పలు స్కూళ్లకు ఈమెయిల్ ద్వారా వచ్చిన బాంబు బెదిరింపులు తీవ్ర అలజడిని రేపాయి. గుర్తుతెలియని దుండగులు మరోసారి అదే పనిచేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సహా దేశంలోని 41 విమానాశ్రయాలకు మంగళవారం ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది విమానాశ్రయాల్లో కొన్ని గంటలపాటు తనిఖీలు చేపట్టగా, అవి నకిలీ బాంబు బెదిరింపులుగా అధికారులు తేల్చారు.

క్యాన్సర్‌తో భార్య మృతి.. ఐపీఎస్ అధికారి ఆత్మహత్య

దిస్‌పూర్, జూన్ 18: భార్య మరణాన్ని తట్టుకోలేక 2009 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శిలాదిత్య చెటియా మంగళవారం ఆత్మహత్య చేసుకొన్నారు. ఆయన ప్రస్తుతం అస్సాం హోం శాఖలో కార్యదర్శిగా పనిచేస్తున్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన భార్య దవాఖానలో చికిత్స పొందుతూ మరణించింది. ఆ వార్త తెలిసిన కొన్ని నిమిషాలకే చెటియా ఆత్మహత్య చేసుకున్నట్టు డీజీపీ జీపీ సింగ్ వెల్లడించారు.



కార్యకర్తతో కాళ్లు కడిగించుకొన్న మహా కాంగ్రెస్ నేత!

కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే మంగళవారం అకోలా జిల్లా పర్యటనలో పార్టీ కార్యకర్తతో తన బురద కాళ్లను కడిగించుకోవడం విమర్శలకు దారితీసింది. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ భూస్వాముల మనస్తత్వాన్ని తెలియజేస్తున్నదని బీజేపీ నేత షెహజాద్ విమర్శించారు. 'వాళ్లు కార్యకర్తలను సేవకులుగా భావిస్తారు. అధికారంలో లేనప్పుడు వాళ్లు ప్రజలతో ఎలా ప్రవర్తిస్తున్నారో గమనించండి. పొరబాటున అధికారంలోకి వస్తే వాళ్లేం చేస్తారో ఊహించుకోండి' అని అన్నారు.

పీజీఈసెట్‌లో 91%పాస్

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పీజీఈసెట్ ఫలితాలను మంగళవారం కూకట్‌పల్లి జేఎన్టీయూలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఈ నెల 10 నుంచి 13 వరకు నిర్వహించిన పరీక్షలకు 22,712 మంది దరఖాస్తు చేసుకోగా, 20,626 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 18,829 (91.28శాతం) మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వీ వెంకటరమణ, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు, పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు పీఈసెట్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీఈసెట్) ఫలితాలు బుధవారం విడుదలకానున్నాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన వర్సిటీ ఇన్‌చార్జి వీసీ సురేంద్రమోహన్ మధ్యాహ్నం 3 గంటలకు ఫలితాలను విడుదల చేస్తారు.

నేటి నుంచి దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్

జూలై 15 నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ బుధవారం నుంచి ప్రారంభమవుతుంది. మూడో విడత షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు సవరించి నూతన షెడ్యూల్‌ను రూపొందించారు. రెండోవిడతలో 41,533 మంది విద్యార్థులకు సీట్లను కేటాయించారు. కామర్స్‌లోనే విద్యార్థులు అత్యధికంగా సీట్లను దక్కించుకున్నారు. కామర్స్‌లో 14,012, ఫిజికల్ సైన్సెస్‌లో 9,727, లైఫ్‌సైన్సెస్‌లో 8,791, ఆర్ట్స్ కోర్సుల్లో 4,884 చొప్పున విద్యార్థులు సీట్లను పొందారు. దోస్త్ రెండోవిడత సీట్లను మంగళవారం కేటాయించగా, వివరాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మీడియాకు వెల్లడించారు. సీట్లు పొందినవారు ఈ నెల 26లోగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. డిగ్రీ ఫస్టియర్ సెమిస్టర్ క్లాసులు జూలై 15 నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు.

సీబీఆర్‌టీ విధానంలో 'హాస్టల్ వెల్ఫేర్' పరీక్షలు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): సంక్షేమ శాఖలకు సంబంధించి ఈ నెల 24 నుంచి ప్రారంభంకానున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, వార్డెన్ పోస్టుల భర్తీకి కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహిస్తున్నట్టు మంగళవారం టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. సీబీఆర్‌టీ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులు పరీక్ష సమయంలో పాటించాల్సిన మార్గదర్శకాలు విడుదల చేశారు. పూర్తి వివరాలు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

కాలేజీల్లో లోపాలుంటే గుర్తింపు రద్దు: బుర్రా

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో లోపాలు ఉంటే కఠినంగా వ్యవహరిస్తామని, ఈ ఏడాది అనుబంధ గుర్తింపును ఇచ్చేదిలేదని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం హెచ్చరించారు. మంగళవారం జేఎన్టీయూలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. పలు కాలేజీల్లో ప్రిన్సిపాళ్లు, ఫ్యాకల్టీ లేరని, సరైన వసతులు లేవని, ఇలాంటి కాలేజీల్లో నాణ్యమైన విద్య ఎలా అందుతుందని తెలిపారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు హోంగార్డులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా మారితే ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. ఇంజినీరింగ్ ప్రవేశాల నాటికి కాలేజీలకు అనుబంధ గుర్తింపును జారీచేస్తామని, లోపాలున్న కాలేజీలతో రెండుమూడు రోజుల్లో సమావేశం అవుతామని పేర్కొన్నారు. కాలేజీల్లో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా అమలుచేస్తామని చెప్పారు.

డీఎస్సీ దరఖాస్తులకు రేపే ఆఖరు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ దరఖాస్తుల గడువు గురువారంతో ముగియనున్నది. రాష్ట్రంలో 11 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీకాగా, ఫీజు చెల్లింపు గడువు బుధవారంతో, దరఖాస్తుల గడువు ఈ నెల 20న రాత్రి 11:50కి ముగుస్తుంది. 2,45,135 మంది అభ్యర్థులు డీఎస్సీకి దరఖాస్తులు సమర్పించారు.

సివిల్స్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్- 2025 లాంగ్ టర్మ్ కోచింగ్ తరగతులు జూలై 18 నుంచి ప్రారంభించనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్స్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులను ఈ నెల 19 నుంచి జూలై3 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-24071178 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. గ్రూప్-2 పరీక్షను ఈ నెల 22, 30 తేదీల్లో బీసీ స్టడీ సర్కిళ్లలో నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

ఆర్నెళ్లలో ఒక్క మౌలిక మార్పు కనబడలే

పోస్టుల భర్తీపై సీఎం సమీక్ష ఏదీ : ఎంపీ కృష్ణయ్య

ఖైరతాబాద్, జూన్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆర్నెళ్లవుతుందని, కానీ ఒక్క మౌలిక మార్పు కనిపించడం లేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఉన్నాయని, వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయ పోస్టులతో పాటు గ్రూప్ 1, 2, 3, 4లో పోస్టులు పెంచాలని, 23 కొత్త జిల్లాలు, 30 డివిజన్లలో పోలీస్‌స్టేషన్లు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటివరకు ఏ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో 5,900 ఎయిడెడ్ పోస్టులు ఉన్నాయని, వాటిని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలకు తలొగ్గి అడ్డగోలుగా పదోన్నతులు ఇచ్చి నిరుద్యోగుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు చదువుతో పాటు ప్రభుత్వ వైఖరిపై పోరాటాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ నెల 20న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో యూత్ ఎంప్లాయిమెంట్ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. వంద రోజుల్లో 20వేల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ నీల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి అన్వర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ రామకోటి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు నడిరోడ్డుపై యువతి హత్య

- మహారాష్ట్రలోని చిన్చ్‌పాడాలో దారుణం
- అడ్డుకోకుండా వీడియో తీసిన జనం!

ముంబై, జూన్ 18: ప్రేమించిన యువతి.. తనను దూరం పెట్టిందన్న కక్షతో ఓ యువకుడు ఆమెపై అత్యంత పాశవికంగా దాడికి తెగబడ్డాడు. రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న యువతిని వెంటాడి దారుణంగా హత్య చేశాడు. పరిశ్రమల్లో వాడే స్పానర్‌తో ఆమె తలపై 18 మార్లు కొట్టడంతో.. యువతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. మహారాష్ట్ర కొంకణ్ తీరంలోని వాసా నగరం చిన్చ్‌పాడా ప్రాంతంలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. మృతురాలు ఆర్తి యాదవ్(22), దాడికి తెగబడ్డ రోహిత్ యాదవ్(32) గతంలో ఇద్దరూ ప్రేమించుకున్నారని, కొద్దికాలంగా ఆ యువతి మరొక వ్యక్తికి దగ్గరవ్వటంతో రోహిత్ యాదవ్ ఈ దాడికి తెగబడినట్టుగా స్థానిక పోలీసులు చెబుతున్నారు. నిందితుడ్ని అరెస్టు చేసి.. హత్య కేసు నమోదుచేశామని తెలిపారు. దాడి ఘటనను అడ్డుకోకుండా, కొంతమంది స్మార్ట్‌ఫోన్లలో వీడియో తీయటం.. దానిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయటాన్ని పోలీసులు తప్పుబట్టారు. యువతి తలపై స్పానర్‌తో బాదుతున్నా, రోడ్డుపై అందరూ చూస్తుండిపోవటంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమైంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం.77/2024
తేది: 18-06-2024
స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
PUB/0572

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడుతున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును.మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
56.24.1187	టెలికమ్యూనికేషన్ కొరకు 6 క్వాడ్ కేబుల్
LH246036	స్టెయిన్‌లెస్ స్టీల్ ఎయిర్ రిజర్వాయర్

గమనిక: టెండరు తెరుచు గడువు తేదీలు:
తేది: 20-06-2024న క్ర.సం. 01,
తేది: 01-07-2024న క్ర.సం. 02.

పైన తెలిపిన టెండర్లతో పాటు రూ.25 లక్షల కన్నా తక్కువ విలువ గలవి ఉన్నాయి.

వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపాల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0573

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01, **NIT No.** E(GS)/CN/2024-2025, తేది: 18.06.2024. **టెండరు నం:** 03-2024-2025-E-GS-CN, **పని పేరు:** ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్: REEL వ్యాగన్స్ యొక్క ఫ్యాబ్రికేషన్ మరియు ఎరెక్షన్ (4 నం.లు) & వైరింగ్ డెక్ యొక్క ఫ్యాబ్రికేషన్ మరియు ఎరెక్షన్ (2 నం.లు). **అంచనా వ్యయం:** రూ. 30,55,020/-, **బయానా:** రూ. 61100/-, **డాక్యుమెంట్ ధర:** లేదు, **పూర్తిచేయు కాలం:** 03 (నెలలు), **ముగింపు తేది:** 08.07.2024న 15.00 గం. వరకు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్-II /కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం. 01 నుండి 03
PUB/0574

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), గుంటూరు వారు IREPS పోర్టల్ www.ireps.gov.in ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01, **టెండరు రిఫరెన్స్ నం.** GNT-E.01.2024-25, తేది: 13-06-2024, **టెండరు టైటిల్:** GNT డివిజన్‌లో 900 kWp రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 4,59,02,118.42, **బయానా:** రూ. 3,79,500.00, **టెండరు ఫారం ధర (వాపసుఇవ్వబడదు):** రూ. 0.

క్ర.సం.02, **టెండరు రిఫరెన్స్ నం.** GNT-E.02.2024-25, తేది: 13-06-2024, **టెండరు టైటిల్:** రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు మరియు అనుబంధ విద్యుత్ ఏర్పాట్ల పని. **సుమారు విలువ:** రూ. 5,22,05,535.76, **బయానా:** రూ. 4,11,000.00, **టెండరు ఫారం ధర (వాపసుఇవ్వబడదు):** రూ. 0.

క్ర.సం.03, **టెండరు రిఫరెన్స్ నం.** GNT-E.03.2024-25, తేది: 14-06-2024, **టెండరు టైటిల్:** BIPV సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు మరియు అనుబంధ విద్యుత్ ఏర్పాట్ల పని. **సుమారు విలువ:** రూ. 4,50,97,585.67, **బయానా:** రూ. 3,75,500.00, **టెండరు ఫారం ధర (వాపసుఇవ్వబడదు):** రూ. 0.

క్ర.సం. 1 కొరకు ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 04-07-2024న 15.30 గంటల వరకు
క్ర.సం. 2 కొరకు ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 05-07-2024న 15.30 గంటల వరకు
క్ర.సం. 3 కొరకు ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం: 08-07-2024న 15.30 గంటల వరకు

ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in**లో మాత్రమే ప్రచురించబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (మెయింటెనెన్స్) గుంటూరు
A0726

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

సంధ్య 35 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.50,4.30,11.00PM
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40
PVR ఇనార్బిట్‌మాల్- మాదాపూర్ 11.10,1.45,7.50,11.05
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.25,10.25
PVR గలేరియా- పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.45,1.45,7.50,11.05
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35,4.15,7.30,10.45
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 10.4012.50,7.25,10.30
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.05,1.20,7.25,10.40
AMR ఎఎంఆర్- మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 10.00,4.00,7.15,10.00
MOVIETIME ప్లాటినమ్- గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50PM
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45PM
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.50,1.45,10.45PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 11.00,1.35,10.45PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.10,10.35PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 2.00,11.00PM
సినీ స్క్వేర్ -ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50
టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30PM
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 11.00,1.50,7.30,10.30
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.40,7.30,10.30
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.50,4.40,10.30PM
రాధిక ఎ/సి - కాప్రా 10.50,7.35,10.30PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,1.00,4.45,7.20,10.30
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45
జెపి ఎ/సి - చందానగర్ 10.45,4.40,7.25,10.25
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.50,1.50,7.35,10.35
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.357.15,10.15

అర్జున్ 70 - కూకట్‌పల్లి | రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ | సంపూర్ణ - వనస్థలిపురం | SVC శివశక్తి - కాప్రా | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్ | జగదాంబ - ఘట్‌కేసర్ | ప్రశాంత్ - సికింద్రాబాద్ | రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ | శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
వైజయంతి - నాచారం | వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | విజేత ఎ/సి - బోరబండ | శ్రీరాములు - మూసాపేట్
సూపర్ - బాలాపూర్ | శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | సాయిరంగ - మియాపూర్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | BR హైటెక్ - మాదాపూర్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ | భుజంగ ఎ/సి - జీడిమెట్ల | రంగ - జీడిమెట్ల 2.00,9.00 | ముక్త సెన్సేషన్ - ఖైరతాబాద్ | లక్ష్మీకళ - మూసాపేట్ | సంతోష్ - ఇబ్రహీంపట్నం

వరంగల్ జిల్లా: వెంకట్రామ ఎ/సి - వరంగల్, ఏషియన్ జెమిని - వరంగల్, పివిఆర్ యస్2 - వరంగల్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, ఏషియన్ అశోక - హన్మకొండ, భవాని 70 ఎ/సి - కాజీపేట్, లక్ష్మి - మహబూబాబాద్, శాంతి 70 ఎ/సి - మరిపెడ, SVC కృష్ణ ఎ/సి - జనగాం, ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్, జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా: వినోద 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం, SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం, ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం, లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర, సీతారామ ఎ/సి- మణుగూర్, బాలాజీ ఎ/సి - సత్తుపల్లి, కళాంజలి ఎ/సి - ఇల్లందు
కరీంనగర్ జిల్లా: వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్, న్యూఅశోక - గోదావరిఖని, VLS శ్రీరామ - జగిత్యాల, VKM ఎ/సి - హుస్నాబాద్, ఏషియన్‌నటరాజ్ - సిరిసిల్ల, సంగీత ఎ/సి - పెద్దపల్లి, ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్, పివిఆర్ వేణు - నిజామాబాద్, గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్, ఏషియన్ ప్రియా 70 - కామారెడ్డి, పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్, వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
మహబూబ్‌నగర్ జిల్లా: శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్, ఎవిడి కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్, పార్థసారథి - కల్వకుర్తి, శ్రీనివాస ఎ/సి - వనపర్తి, SVC సినిమాస్ - గద్వాల్, సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్, వెంకటరమణ ఎ/సి- జడ్చర్ల, రవి ఎ/సి - నాగర్‌కర్నూల్, శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట, వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్, భువనేశ్వరి ఎ/సి- ఐజా
నల్గొండ జిల్లా: పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ, వెంకటేశ్వర ఎ/సి - కోదాడ, విష్ణురామ్ ఎ/సి - కోదాడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, వెంకటేశ్వర - మిర్యాలగూడ, విట్రోస్ 70 ఎ/సి - మిర్యాలగూడ, వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్, వసుంధర ఎ/సి - భువనగిరి, శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్, శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్, మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ, విటి రామ్‌రాజ్ - తిరుమలగిరి, సుజన 70 ఎ/సి - చిట్యాల
ఆదిలాబాద్ జిల్లా: మహేశ్వరి - ఆదిలాబాద్, వెంకటేశ్వర - మంచిర్యాల, నారాయణ ఎ/సి - నిర్మల్, SVC జెమిని - మంచిర్యాల, ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి, వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్, కమల 70 ఎ/సి - బైంసా, మహానంద ఎ/సి - లక్సెట్టిపేట్, పిక్చర్‌హౌస్ ఎ/సి - ఆసిఫాబాద్
మెదక్ జిల్లా: ఏషియన్‌సాయిదత్త - మెదక్, వెంకటేశ్వర - సిద్దిపేట్, నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి, ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్, ఏషియన్ మహేశ్వరి - సదాశివపేట్
రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్, ఏషియన్ శైలజ - వికారాబాద్, వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ళ
రాయచూర్: మీరజ్ ఎ/సి - రాయచూర్, చందహాస్ ఎ/సి - గంగావతి, కొడాలిసంగమేశ్వర - సింధనూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అపర్ణ - నల్లగండ్ల 1.35;4.10;7.00;10.50
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.15,7.45
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 2.15,7.50,11.05
PVR ఇనార్బిట్‌మాల్- మాదాపూర్ 2.25,7.50,11.05
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.40,4.20,7.35,10.50
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 10.30,1.45,7.45,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.25,7.45,11.00
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.00,7.15,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,7.45,11.00
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 2.10,7.45,11.00
PVR ఎస్2 మల్లాపూర్ 1.00,7.00,10.45
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.05,7.25,10.40
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.15,4.30,7.45,11.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,7.25,10.40
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.15,1.30,7.35,10.50
INOX అశోక - వై.జంక్షన్ 10.50,4.20,7.35
AMR మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 11.00,1.00,7.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.45,5.15,8.00,10.30
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,2.15,4.50,11.05
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 1.45,4.30,11.05
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.50,4.40,7.20,10.30
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,4.35,8.00,11.10
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 1.30,4.50
గణేష్ - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 6.00,9.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,4.45,11.00
మీరజ్ - ఐడిపిఎల్ 11.00,2.00,7.30,10.40
మీరజ్ - చందానగర్ 1.40,7.30,10.40
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 1.30,7.50
లక్ష్మీనరసింహ- మియాపూర్ 1.30,7.45
సినీ స్క్వేర్ -ఉప్పల్ 10.35,1.40,4.45,7.45,10.45
టివోలి - సికింద్రాబాద్ 1.40,4.30,7.20
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 11.00,4.30
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30,1.10,7.15,10.05
AMB ఎఎంబి -గచ్చిబౌలి 10.35,4.35,7.30,10.30
సినీప్లానెట్ - కొంపల్లి 10.35,4.45,7.10
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.30,1.35,7.20,10.35
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ముక్త ఎ2 సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.25,2.40,6.25,9.35
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.45
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
రాధిక- కాప్రా 10.45,1.45,4.40,10.25
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.05,1.55,4.50,7.40
జెపి - చందానగర్ 10.35,4.25,7.30,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,4.25,7.30,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.45
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 1.30,7.45,10.45
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

ఏషియన్ జెమిని - వరంగల్, SVC తిరుమల - ఖమ్మం, పివిఆర్ యస్2 - వరంగల్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, ముకుంద్ ఎ/సి - మహబూబాబాద్, పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం, మమత ఎ/సి - కరీంనగర్, ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, పివిఆర్ వేణు - నిజామాబాద్, గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్, పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్, భవాని 70 ఎ/సి - పరిగి, ఏషియన్ ప్రియా 70 - కామారెడ్డి, ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, SVC సినిమాస్ - గద్వాల్, ఏషియన్ తిరుమల - నల్గొండ, విష్ణురామ్ ఎ/సి - కోదాడ, ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ, విట్రోస్ 70 ఎ/సి - మిర్యాలగూడ, SVC జెమిని ఎ/సి - మంచిర్యాల, ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్, శాంతమహల్ ఎ/సి - తాండూర్, మీరజ్ ఎ/సి - రాయచూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP